ప్రయాణికుల పాట్లు

ఇక మధ్యాహ్నం ఎంఎంటీఎస్ సర్వీసులు రద్దు చేసిన రైల్వేశాఖ

- ఇబ్బందుల్లో డబీర్‌పుర, యాకూత్‌పుర, బోరబండ ఇతర ప్రాంతాల వాసులు
- నిర్ణయంపై వెల్లువెత్తుతున్న విమర్శలు


ఎంఎంటీఎస్ కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు (ఫైల్)

అల్లాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరానికి ఎంఎంటీఎస్ ఒక మణిహారం అని చెప్పొచ్చు. ఇక్కడ అంతా జనాదరణ పొందింది. ప్రయాణాన్ని సులభతరం చేసింది. 2003 ఆగస్టు 9న ప్రారంభమైంది. 27 స్టేషన్‌లను కలుపుతూ 87 సర్వీసులను నడిపింది. ప్రస్తుతం ఉదయం 10.30 వరకే సర్వీసులు నడుస్తున్నాయి. ఆ తర్వాత సాయంత్రం 4.30 గంటల నుంచి కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం సర్వీసులు నడపకపోవడంపై సగటు ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంఎంటీఎస్ రైళ్ల రద్దు, రాకపోకల సమాచారం, సమయపాలన ఏడాదికి పైగా సవ్యంగా ఉండటం లేదు. దీన్ని ఎక్కాలంటే సమయానికి గమ్యం చేరుకుంటామో లేదో అని ప్రయాణికులు జంకుతున్నారు. ఇటీవల ఉదయం, సాయంత్రం సమయాల్లో తప్ప మిగతా సమయాల్లో సర్వీసుల్ని రైల్వే శాఖ రద్దు చేసింది. ఉద్యోగస్తులకు ఇది ప్రయోజనకరంగా ఉంది కాని సాధారణ ప్రయాణికులకు ఇబ్బందవుతోంది. అల్లాపూర్, ఫతేనగర్, హఫీజ్‌పేట్‌తో పాటు అటు ఓల్డ్ సిటీలోని డబీర్‌పుర, యాకూత్‌పుర బస్తీలవాసులకు అసౌకర్యం కలగడం అందుకు నిదర్శనం. ఉదయం పదిన్నర తరువాత బోరబండ నుంచి సికింద్రాబాద్‌కు, లింగంపల్లి, హైదరాబాద్‌లకు సర్వీసు లేకపోవటంతో ఈ ప్రాంతాల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోజంతా ఉండే సర్వీసులు, ఒక్కసారిగా పగటిపూట రద్దవ్వడం పలు విమర్శలకు దారితీస్తోంది. రైల్వే శాఖ నిర్ణయంతో అల్లాపూర్, బోరబండలోని ప్రాంతవాసుల ప్రయాణ కష్టాలు మరింత తీవ్రతరం అయ్యాయి.

- సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి ముఖ్యమైన స్టేషన్లలోనే కాకుండా డబీర్‌పుర, ఫతేనగర్, నెక్లెస్ రోడ్ వంటి చిన్న స్టేషన్లలో రైళ్ల రాకపోకల సమాచారం తెలిపేందుకు టీవీలు అందుబాటులో ఉండేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. చాలా స్టేషన్లలో అసలు టీవీలు లేవు. దీంతో తాము ఎక్కవలసిన రైలు ఎప్పుడొస్తుందో తెలియక ప్రయాణికుడు అయోమయానికి గురవుతున్నాడు. ఒక్కో సారి వేచి చూసి ఎంతకీ రైలు రాకుంటే విచారణ కేంద్రంలో విచారిస్తే రైలు రద్దయ్యిందని చెబుతున్నారని పలువురు వాపోయారు. ఇక 'ఎస్.సీ.ఆర్.హైలైట్స్' యాప్‌లో కూడా సమాచారం అంతంత మాత్రంగానే ఉంది.

ఒక్కోసారి గంట వేచిచూస్తున్నా



నేను ఫతేనగర్‌లో ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగి. ఎంఎంటీఎస్ అందుబాటులో ఉండటం మంచిదే. అయితే సర్వీసుల సంఖ్య పెంచితే బాగుంటుంది. ఒక్కోసారి గంట వేచి చూడాల్సి వస్తోంది. ఆలస్యమైన రోజు ముఖ్యమైన పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తున్నది.

- భారతి, ప్రైవేటు ఉద్యోగి

గంటకు కూడా వస్తోందో రాదో?



నేను లక్డీకాపుల్‌లోని ఓ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తాను. ఉదయం హైటెక్ సిటీ స్టేషన్‌లో రైలు ఎక్కి సమయానికి ఆఫీసుకు చేరుకోగల్గుతున్నా. అయితే ఒక వేళ అది మిస్సయితే అంతే సంగతి. తదుపరి ట్రైన్ మరో గంటకు వస్తుందో రాదో కూడా తెలియని పరిస్థితి.

- సిద్ధేశ్వర్, ఉద్యోగి, లక్డీకాపుల్

సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


సీసీ రోడ్డు మొదటి లేయర్ వేసిన దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్ డివిజన్ కనకదుర్గమ్మ టెంపుల్ నుంచి రమ్యగ్రౌండ్‌కు వెళ్లే ప్రధాన రహదారి మొదటి లేయర్‌ను అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి వేశారు. " రోడ్డు తవ్వి.. నిర్మించడం వదిలేసి! " శీర్షికతో ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. నాలుగు వారాలుగా ఇక్కడ ఎటువంటి పనులు జరగడం లేదని, ఆపై తమ వ్యాపారాలు సవ్యంగా సాగడం లేదని వ్యాపారులు దుకాణాలు మూసివేశారని, ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బంది అవుతుందని ఆంధ్రజ్యోతి ప్రశ్నించింది. స్పందించిన అధకారులు.. రోడ్డు మొదటి లేయర్ వేశారు. దీంతో వ్యాపారులు, నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. వారంలో పూర్తిస్థాయిలో రోడ్డు వేసి అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు.

వాహనాల పార్కింగ్‌తో ఇబ్బందులు


జోనల్ కమిషనర్ కార్యాలయ అధికారికి ఫిర్యాదు చేస్తున్న సీపీఐ నాయకులు

హైదర్‌నగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): హాస్టళ్లలో నివాసముండే వారు రోడ్లకిరువైపులా వాహనాలను పార్కింగ్ చేయడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని సీపీఐ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయ అధికారికి వారు ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి, బాలాజీనగర్, కేపీహెచ్‌బీ కాలనీలోని ప్రైవేట్ హాస్టళ్లకు పార్కింగ్ లేకపోవడంతో వారు రోడ్డుపై ఇష్టరీతిగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి కృష్ణ, దావీద్ తదితరులు పాల్గొన్నారు.


టెంపుల్ బస్టాపులో గుంతలు పూడుస్తున్న సిబ్బంది

రోడ్లపై గుంతలు పూడ్చివేత

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్‌లో రోడ్లపై గుంతల పూడ్చివేత కార్యక్రమాన్ని సోమవారం అధికారులు ప్రారంభించారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్‌లోని టెంపుల్ బస్టాప్, రోడ్ నంబర్ -1లోని రోడ్లను పూడ్చారు. ఈ కార్యక్రమాన్ని వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. వారం రోజుల్లో సర్కిల్ పరిధిలోని గుంతలను పూడ్చివేస్తామని ఆయన తెలిపారు.


తాగునీటి పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

తాగు నీటి పైపులైన్ పనుల పరిశీలన

అల్లాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లో కొనసాగుతున్న తాగునీటి పైపులైన్ పనులను కార్పొరేటర్ సబీహాబేగం సోమవారం పరిశీలించారు. వీలైనంత త్వరలో పైపులైన్ పనులు పూర్తిచేసి సఫ్దర్‌నగర్ వాసులకు తాగునీటిని సరఫరా చేస్తామని చెప్పారు.


ప్రమాద స్థలి వద్ద కారు, గుమిగూడిన జనం

కారు, విద్యుత్ పోల్‌ను ఢీకొట్టి బోల్తా

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): వేగాన్ని నియంత్రించలేక ఎదురు వస్తున్న కారును ఢీకొట్టి.. ముందుకు దూసుకెళ్లి ఎలక్ట్రికల్ పోల్‌కు తగిలి ఒక కారు బోల్తా పడింది. ఈ సంఘటన సోమవారం తెల్లవారుజాము రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్‌పై చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. తెలిసిన సమాచారం ప్రకారం.. జేఎన్‌టీయూ నుంచి మాదాపూర్ వైపు వస్తున్న కారును యువకుడు వికాష్ శర్మ నడుపుతున్నాడు. మరో ఇద్దరు మిత్రులు కూడా అతడి వెంట ఉన్నారు. తెల్లవారుజాము 3 గంటలకురాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్ ఎక్కగానే కారు వేగాన్ని నియంత్రించలేక ఎదురుగా వస్తున్న మరొక కారును ఢీకొట్టి ముందుకు దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ఘటనలో వికాష్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఎదురు కారులో ఉన్న అఖిల్‌రెడ్డి, సాహి కుమార్, ప్రియలకు స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదం నుంచి వికాష్ మిత్రులు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అర్ధగంట పాటు శ్రమించి కారులో ఇరుక్కుపోయిన వికాష్‌ను బయటికి తీశారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మాదాపూర్‌లోని మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. వికాష్ శర్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సూరారం మల్లారెడ్డి హాస్పిటల్‌లో అఖిల్‌రెడ్డి చికిత్స పొందుతున్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య


కమలేష్ (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన మూసాపేట్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. పటేల్ నగర్‌లో నివాసం ఉంటున్న కమలేష్ (28) సెంట్రింగ్ పనిచేస్తాడు. మహారాష్ట్ర గోంగులపూడి గ్రామం నుంచి మూడు నెలల క్రితమే ఇక్కడికి వచ్చాడు. తాను ఉండే గదిలో ఇనుప రాడ్‌కు ఫ్యాంట్‌తో ఉరేసుకున్నాడు. స్థానికుల సమాచారం ద్వారా సెంట్రింగ్ మేస్త్రీ అతను ఉండే ప్రాంతానికి చేరుకొని పోలీసులకు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. కుమారుడు విగత జీవిగా కనిపించేసరికి తండ్రి కన్నీరు మున్నీరయ్యారు. ఆ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కమలేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కూకట్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సదరు యువకుడు ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకొని ఉంటాడని వారి ప్రాథమిక నిర్ధారణలో తేలింది.

కాంగ్రెస్ బాకీలపై నిలదీయాలి

ఎమ్మెల్యే కృష్ణారావు


కాంగ్రెస్ బాకీ బ్రోచర్స్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, వివేకానంద, కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు

కూకట్‌పల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ఆ పార్టీ నాయకులను నిలదీయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీర్‌పూర్‌రాజులతో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు బాకీ కార్డు బ్రోచర్స్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అమలుకు నోచుకొని హామీలిచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలకు లక్షలాది రూపాయలు బాకీ పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు


ఆంజనేయ స్వామి ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఫిరోజ్‌గూడ అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ ఆంజనేయ స్వామి ఆలయ ముఖద్వారాన్ని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధిని సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే బాధ్యత తనపై ఉందన్నారు. ఫిరోజ్‌గూడ వాసుల ఆకాంక్షను నెరవేర్చేందుకు రూ.25లక్షల సొంత నిధులను ఖర్చు చేసి ఆలయ ముఖద్వారాన్ని నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, సతీష్‌గౌడ్, ఖాజా, సుధాకర్‌రెడ్డి, కవిత, ప్రభాకర్, శ్రీనివాస్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.


సిమ్మెంట్ దిమ్మెలతో రోడ్డును బ్లాక్ చేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

మూసిన రోడ్డు తెరవాలి

కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు.. కొత్త సమస్యలను సృష్టించడం సరికాదని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఐదో ఫేజ్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి ఉద్యోగులతో కలిసి ఎన్ఎస్ఎల్ మాల్ ముందు బ్లాక్ చేసిన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. గతంలో ఉన్న రాకపోకలను బంద్ చేసి ఐదోఫేజ్ అంతర్గత రోడ్ల మీదుగా వెళ్లేలా తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు చేసిన పొరపాట్లను సరిదిద్దుకొని వెంటనే సిమ్మెంట్ దిమ్మెలను తొలగించి రోడ్డు తెరవాలన్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 నుంచి నెక్సస్ మాల్ చౌరస్తాలో వాహన రాకపోకలు జరిగేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఈ రమేష్, ఏఈ రంజిత్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ట్రాఫిక్, జలమండలి సిబ్బంది పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 45, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 45, కాకరకాయ 31, బీరకాయ 45, క్యాబేజీ 21, బీన్స్ 55, క్యారెట్ 55, గోబిపువ్వు 30, దొండకాయ 40, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 65, బీట్‌రూట్ 43, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 80. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

రహదారి పనులకు శంకుస్థాపన


పనులకు శంకుస్థాపన చేస్తున్న హన్మంత్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఎల్‌జీ విస్టాలో రూ. 40 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కొంపల్లి పురపాలక సంఘం ఎల్‌జీ విస్టాలో బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయిందని కాలనీ వాసులు గత నెలలో తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. తాను మంత్రి శ్రీధర్‌బాబు వద్ద ఈ విషయమై మాట్లాడానని, రూ. 40 లక్షలను ఆయన మంజూరు చేశారన్నారు. కాగా హన్మంత్‌రెడ్డిని కాలనీ వాసులు శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కొంపల్లి పట్టణ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్, మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ కావలి గోపాల్, నాయకులు శివకుమార్, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజి ముదిరాజ్, సంజీవరెడ్డి, కాలనీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.


పత్రాలను పరిశీలిస్తున్న డీసీపీ సురేష్ కుమార్


డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మూసాపేట్‌లో పోలీసుల నాకాబందీ

73 వాహనాల స్వాధీనం

11 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్ ఏసీపీ సురేష్ కుమార్ పర్యవేక్షణ మూసాపేట్‌లో ఆదివారం రాత్రి 11 గంటల నుంచి సోమవారం తెల్లవారుజాము 2 గంటల వరకు పోలీసులు నాకాబందీ నిర్వహించారు. కూకట్‌పల్లి ఏసీసీ రవికిరణ్‌రెడ్డితో పాటు ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 15 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇతరత్రా సిబ్బంది విధుల్లో పాల్గొని బైక్‌లు, ఆటోలు, కార్లు, ట్రాలీలు తనిఖీ చేశారు. ఎటువంటి పేపర్లు, తప్పుడు నంబర్ ప్లేట్లు, మద్యం తాగి వాహనాలు నడపడం గుర్తించారు. 68 టూ వీలర్స్, నాలుగు ఫోర్ వీలర్స్, ఒక త్రీ వీలర్ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని కూకట్‌పల్లి ట్రాఫిక్ పీఎస్‌కు తరలించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 11 మందిపై కేసులు నమోదు చేశారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం



↑ అధికారులతో సమీక్షిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామని జడ్సీ అపూర్వ్ చౌహాన్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఇంజనీరింగ్-9, టౌన్‌ప్లానింగ్-5, ఎలక్ట్రికల్-1 చొప్పున ఫిర్యాదులు స్వీకరించారు. రోడ్లపై గుంతలు, అధ్వానంగా తయారైన రహదారుల గురించి ఫిర్యాదులు రావడంతో జోనల్ ఎస్ఈ చిన్నారెడ్డితో కలిసి జడ్సీ చర్చించారు. తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిళ్ల ఈఈలను ఆదేశించారు.

రాంగ్ రూట్‌లో డ్రైవింగ్.. ప్రమాదకరం

- ఉషోదయ చౌరస్తా వద్ద యూటర్న్ తీసుకోని వాహనచోదకులు





రాంగ్‌రూట్‌లో ప్రమాదకరంగా వస్తున్న వాహనదారులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు నిబంధనలు పట్టించుకోవడం లేదు. షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తా నుంచి గాజులరామారం వైపు వెళ్లే వాహనదారులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వద్ద యూటర్న్ తీసుకోవాల్సి ఉంది. కానీ 50 మీటర్ల దూరం ముందుకు వెళ్లాల్సి ఉండగా.. ఉషోదయ చౌరస్తా వద్ద రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. ఇదే సమయంలో షాపూర్‌నగర్, గాజులరామారం రోడ్డు నుంచి చింతల్ వైపు వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు రాంగ్ రూట్ లో వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేసినా కొందరు వాహనదారుల తీరు మారడంలేదు. ఇలాంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుని రోడ్డు ప్రమాదాల నివారణకు పాటు పడాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

పారిశుధ్యం.. అస్తవ్యస్తం

కాలనీలు దుర్గంధ భరితం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు


పాపిరెడ్డి నగర్ సురభి కాలనీలో పేరుకుపోయిన చెత్త

మియాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు చెత్త నాని దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం.. పారిశుధ్య కార్మికుల కొరతతో పాటు ప్రజల నుంచి సహకారం అందకపోవడం పారిశుధ్య నిర్వహణకు లోపంగా మారింది.

పడకేసిన పారిశుధ్యం..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పారిశుధ్యం పడకేసింది. శేరిలింగంపల్లి చందానగర్ జంట సర్కిళ్లలో రోజూ వందకొద్ది టన్నుల చెత్త వెలువడుతుంది. చెత్త సేకరణ నిర్వహణపై అధికారులు దృష్టి సారించకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా హఫీజ్‌పేట, చందానగర్, లింగంపల్లి రైల్వే ట్రాక్ ఇరువైపులా చెత్తను పడేయడంతో ఆ ప్రాంతాలు డంపింగ్ కేంద్రాలుగా మారాయి. పెరుగుతున్న జనాభాకనుగుణంగా కార్మికుల సంఖ్య, చెత్త వాహనాలను పెంచకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మక్తా చెరువు దీప్తి శ్రీనగర్ రేగులకుంట పరిసరాల్లో రోడ్ల పక్కన చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. బతుకమ్మ వేడుకల సందర్భంగా చెరువుల్లో వేసిన పూలను తొలగించలేదు. పాపిరెడ్డి సురభికాలనీలో నాలాల్లో చెత్త పేరుకొని మురుగు ప్రవాహం నిలిచిపోయింది. చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమలు, ఈగలతో న్యూ హఫీజ్‌పేటతో పాటు పలు బస్తీలలో ప్రజలకు కంటి మీద కునుకులేకుండా పోతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త కుప్పలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.


చందానగర్ రైల్వే ట్రాక్ పక్కన పేరుకుపోయిన చెత్త

చెరువుల్లో చెత్త వేయకుండా చూడాలి



దీప్తిశ్రీనగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో చెత్త వేయడం వల్ల అందులోని నీరు కలుషితం అవుతోంది. అదే విధంగా చెరువు పరిసరాలు దుర్గంధభరితంగా మారాయి. అధికారులు స్పందించి చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి.

- వాసు, దీప్తిశ్రీనగర్


సంతకాల సేకరణలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, స్థానికులు

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్**

గచ్చిబౌలి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఓట్ల చోరిని అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. నల్లగండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తూ, బీజేపీ ఓట్ చోరీకి పాల్పడుతోందని, దీనిని అందరూ కలిసికట్టుగా అడ్డుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ఓటు హక్కును కాపాడాలన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటును వినియోగించుకునే హక్కు కలిగి ఉండాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతోందన్నారు. అనంతరం ఓటు చోరీపై సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయం పరిశీలన

హైదర్‌నగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని వెంకటేశ్వరనగర్ హనుమాన్ దేవాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, హరినాథ్, భాస్కర్ ఉన్నారు.

తాగునీటి పైపులైన్ పనుల పరిశీలన



అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లో కొనసాగుతున్న తాగునీటి పైపులైన్ పనులను కార్పొరేటర్ సబీహ బేగం సోమవారం పరిశీలించారు. వీలైనంత త్వరలో పైపులైన్ పనులు పూర్తిచేసి సఫ్దర్‌నగర్ వాసులకు తాగునీటిని సరఫరా చేస్తామని చెప్పారు.

అల్లాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి)

రోడ్లపై గుంతలు పూడ్చివేత


టెంపుల్ బస్టాపులో గుంతలు పూడుస్తున్న సిబ్బంది

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్‌లో రోడ్లపై గుంతల పూడ్చివేత కార్యక్రమాన్ని సోమవారం అధికారులు ప్రారంభించారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్‌లోని టెంపుల్ బస్టాపు, రోడ్ నంబర్ -1లోని రోడ్లను పూడ్చారు. ఈ కార్యక్రమాన్ని వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. వారం రోజుల్లో సర్కిల్ పరిధిలోని గుంతలను పూడ్చివేస్తామని ఆయన తెలిపారు.

వాహనాల పార్కింగ్‌తో ఇబ్బందులు

హైదర్‌నగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): హాస్టళ్లలో నివాసముండే వారు రోడ్లకిరువైపులా వాహనాలను పార్కింగ్ చేయడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని సీపీఐ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో అధికారికి ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి, బాలాజీనగర్, కేపీహెచ్‌బీ కాలనీలోని ప్రైవేట్ హాస్టళ్లకు పార్కింగ్ లేకపోవడంతో వారు రోడ్డుపై ఇష్టరీతిగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి కృష్ణ, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

● సమస్యలు పరిష్కరించాలి



బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీల వాసులు కోరారు. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను ఆయన నివాసంలో వారు కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పలు శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పలు సంక్షేమ సంఘ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

- గాజులరామారం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి)


నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కార్‌నీ వాలీ ఫౌండేషన్ చైర్మన్ జక్యూలైన్

ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రారంభం

గాజులరామారం, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామం, మండల ప్రాథమిక పాఠశాలను రూ. 70 లక్షలతో కార్‌నీ వాలీ ఫౌండేషన్ వారు నూతనంగా నిర్మించారు. అందులో అన్ని సౌకర్యాలు కల్పించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా టాయిలెట్స్, వంటగది తదితర మౌలిక సదుపాయాలు నిర్మించారు. ఈ పాఠశాలను సోమవారం కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖాధికారి జెమినికుమారితో కలిసి కార్‌నీ వాలీ ఫౌండేషన్ ఇటలీ చైర్మన్ జక్యూలైన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, స్రవంతి, హైదరాబాద్ ఫౌండేషన్ నిర్వాహకులు చంద్రశేఖర్, శివారెడ్డి, కాంట్రాక్టర్ కె. రత్నేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థను కాపాడుకునేందుకు కృషి చేయాలి

ఖైరతాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): భారతదేశ కుటుంబ వ్యవస్థ చాలా పటిష్ఠమని, దానిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ఆర్ఎస్ఎస్ వానవాసి పరిషత్ అఖిల భారత ప్రశిక్షణ టోలి సభ్యులు రామచంద్రయ్య అన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా సోమవారం ఖైరతాబాద్ జైన్ మందిరంలో జరిగిన విజయ దశమి ఉత్సవానికి ఆయన ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. సంఘం మూడుసార్లు నిషేధానికి గురైనా, కార్యకర్తల బలంతోనే ఈ స్థాయికి చేరిందని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పంచ పరివర్తనం పేరిట కుటుంబ ప్రబోధన్ స్వచ్ఛత, స్వదేశీ, పర్యావరణం, పౌర విధులు అనే అంశాలపై జాగరణ చేయనున్నట్లు తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ స్వదేశీ వస్తువులనే వినియోగిస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు.

పేదల ఆకలి తీర్చేందుకే ఇందిరమ్మ క్యాంటీన్లు

- **శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ**

రాయదుర్గం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఇందిరమ్మ క్యాంటీన్లు దోహదం చేస్తాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ టెలికాంనగర్‌లో ఇందిరమ్మ క్యాంటీన్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన అల్పాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లలో నేటి నుంచి రుచికరమైన, పోషకాలతో కూడిన టిఫిన్స్ అందుబాటులోకి వచ్చాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పెద్ద మనస్సుతో అల్పాహారం పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ బొర్ఖడే, డీసీ ప్రశాంతి, ఏఎంహెచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఈఈ శిరీష, నాయకులు సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

క్రీడల్లోనూ రాణించాలి

హైదర్‌నగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చిన్నారులకు సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ రాంకీ పెరల్ కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని గాంధీ అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సంస్థాగత కమిటీలపై దృష్టి సారించాలి

- **బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి**

గచ్చిబౌలి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత కమిటీలపై దృష్టి సారించాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మసీద్‌బండలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ కమిటీలు, మోర్చాకమిటీలు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ఏర్పాటుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతం దిశగా ప్రతి బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. పార్టీ పటిష్ఠత కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపుపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణయాదవ్, అనిల్‌గౌడ్, నాయకులు స్రవంతి, దుర్గాప్రసాద్, మాణిక్‌రావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

బాకీ కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

దుండిగల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన బాకీ కార్డు ఉద్యమాన్ని మేడ్చల్ జిల్లావ్యాప్తంగా జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా ముఖ్యనాయకులు పిలుపు నిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. ఈ విషయమై ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్, నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ, అమలుకు నోచుకొని హామీలిచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని, నయవంచనను బయట పెట్టడానికే బీఆర్ఎస్ బాకీ కార్డు రూపంలో ప్రజల్లోకి వస్తోందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు.


కాంగ్రెస్ బాకీ కార్డు పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, వివేకానంద, కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

మంత్రి అడ్లూరిపై పొన్నం వ్యాఖ్యలు దురదృష్టకరం

- **మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు**

పంజాగుట్ట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఆయన మాదిగ జాతికి, మంత్రి లక్ష్మణ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మాదిగ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేదిక రాష్ట్ర నాయకులు ఇటుక రాజు మాదిగ, ఎం.విజయ్ కుమార్, జి.యాదయ్య, బి.వెంకటేష్, తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. సురేందర్, దామోదర్, మహేష్, భారతక్క చేసిన త్యాగాలతోనే వర్గీకరణ ఉద్యమం కొనసాగిందన్నారు. ఒక్కో కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 50 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొన్న చాలామందిపై కేసులు ఉన్నాయని, 30 సంవత్సరాలుగా వారు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, కేసులను కొట్టేయాలని అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు


పనులకు శంకుస్థాపన చేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

రహదారి పనులకు శంకుస్థాపన

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఎల్‌జీ విస్టాలో రూ. 40 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం కుత్బుల్లాపూర్‌నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కొంపల్లి పురపాలక సంఘం ఎల్‌జీ విస్టాలో బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయిందని కాలనీ వాసులు గత నెలలో తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. తాను మంత్రి శ్రీధర్‌బాబు వద్ద ఈ విషయమై మాట్లాడానని, రూ. 40 లక్షలను ఆయన మంజూరు చేశారన్నారు. కాగా హన్మంత్‌రెడ్డిని కాలనీ వాసులు శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కొంపల్లి పట్టణ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్, మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ కావలి గోపాల్, నాయకులు శివకుమార్, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజి ముదిరాజ్, సంజీవరెడ్డి, కాలనీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.


సర్దార్ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

సర్దార్ కుటుంబానికి బీఆర్ఎస్ అండ

జీడిమెట్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): బోరబండ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు దివంగత నేత సర్దార్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిలు అన్నారు. గతంలో బోరబండ డివిజన్‌లో ఇంటి నిర్మాణం చేపడుతుండగా కాంగ్రెస్ నాయకులు కక్ష పూరితంగా ఆయన ఇంటి నిర్మాణాన్ని కూల్చి వేయించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, ఆయన ఎదుగుదలను ఓర్వలేక ఈ పని చేయడం ఎంత వరకు సమంజసం అని మండి పడ్డారు. ఆయన కుటుంబాన్ని సోమవారం పరామర్శించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ మేరకు ఇంటి నిర్మాణం కోసం రూ. 3 లక్షల చెక్కును వారికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తా : దేదీప్య

వెంగళరావునగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని మధురానగర్, సిద్ధార్థ నగర్, వెంగళరావునగర్, కల్యాణ్‌నగర్-1 కాలనీల్లో 18 సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మధురానగర్ సంక్షేమ సమితి ప్రధానకార్యదర్శి సాంబశివరావు, సిద్ధార్థనగర్ కాలనీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ శ్యామ్, విజయ్, సత్యనారాయణ, బాలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



షేక్‌పేటలో పాదయాత్ర చేస్తున్న విజయలక్ష్మి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి: విజయలక్ష్మి

బంజారాహిల్స్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి అన్నారు. షేక్‌పేటలో ఆమె సోమవారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రజలంతా కాంగ్రెస్‌కే పట్టం కట్టాలని ఆమె కోరారు.

రాంగ్ రూట్‌లో డ్రైవింగ్.. ప్రమాదకరం

- **ఉషోదయ చౌరస్తా వద్ద యూటర్న్ తీసుకోని వాహనదారులు**




రాంగ్‌రూట్‌లో ప్రమాదకరంగా వస్తున్న వాహనదారులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు నిబంధనలు పాటించడం లేదు. షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తా నుంచి గాజులరామారం వైపు వెళ్లే వాహనదారులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వద్ద యూటర్న్ తీసుకోవాల్సి ఉంది. అందుకు 50 మీటర్ల దూరం ముందుకు వెళ్లాలి. కానీ వాహనదారులు ముందుకు వెళ్లకుండా ఉషోదయ చౌరస్తా వద్ద రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. షాపూర్‌నగర్, గాజులరామారం రోడ్డు నుంచి చింతల్ వైపు వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు రాంగ్ రూట్‌లో వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోంది. కొందరు వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించడం లేదు. అలాంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుని రోడ్డు ప్రమాదాల నివారణకు పాటు పడాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

రాంగ్ రూట్‌లో డ్రైవింగ్.. ప్రమాదకరం

● ఉషోదయ చౌరస్తా వద్ద యూటర్న్ తీసుకొని వాహనచోదకులు



రాంగ్‌రూట్‌లో ప్రమాదకరంగా వస్తున్న వాహనదారులు



కుత్బుల్లాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు నిబంధనలు పట్టించుకోవడం లేదు. షా పూర్‌నగర్ ఉషోదయ చౌరస్తా నుంచి గాజులరామారం వైపు వెళ్లే వాహనదారులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వద్ద యూటర్న్ తీసుకోవాల్సి ఉంది. కానీ 50 మీటర్ల దూరం ముందుకు వెళ్లాల్సి ఉండగా.. ఉషోదయ చౌరస్తా వద్ద నుంచే రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. ఇదే సమయంలో షాపూర్‌నగర్, గాజులరామారం రోడ్డు నుంచి చింతల్ వైపు వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాంగ్ రూట్‌లో వెళ్లకుండా ట్రాఫిక్ పోలీసులు.. బారికేడ్లను ఏర్పాటు చేసినా కొందరు వాహనదారుల తీరు మారడంలేదు. ఇలాంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుని రోడ్డు ప్రమాదాల నివారణకు పాటు పడాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

కారు, విద్యుత్ పోల్‌ను ఢీకొట్టి బోల్తా

కేపీ హెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): వేగాన్ని నియంత్రించలేక ఎదురు వస్తున్న కారును ఢీకొట్టి.. ముందుకు దూసుకెళ్లి ఎలక్ట్రికల్ పోల్‌కు తగిలి ఒక కారు బోల్తా పడింది. ఈ సంఘటన సోమవారం తెల్లవారుజాము రాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్‌పై చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. తెలిసిన సమాచారం ప్రకారం.. జేఎన్‌టీయూ నుంచి మాదాపూర్ వైపు వస్తున్న కారును యువకుడు వికాష్ శర్మ నడుపుతున్నాడు. మరో ఇద్దరు మిత్రులు కూడా అతడి వెంట ఉన్నారు. తెల్లవారుజాము 3 గంటలకురాజీవ్‌గాంధీ ఫ్లైఓవర్ ఎక్కగానే కారు వేగాన్ని నియంత్రించలేక ఎదురుగా వస్తున్న మరొక కారును ఢీకొట్టి ముందుకు దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ఘటనలో వికాష్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఎదురు కారులో ఉన్న అఖిల్‌రెడ్డి, సాహి కుమార్, ప్రియలకు స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదం నుంచి వికాష్ మిత్రులు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అర్ధగంట పాటు శ్రమించి కారులోంచి వికాష్‌ను బయటికి తీశారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మాదాపూర్‌లోని మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. వికాష్ శర్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సూరారం మల్లారెడ్డి హాస్పిటల్‌లో అఖిల్‌రెడ్డి చికిత్స పొందుతున్నారు.

హెచ్‌ఎండీఏ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

● కోమటి కుంట చెరువును ఆక్రమించి అక్రమ నిర్మాణాలకు మద్దతు
● బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ బృందం ఆరోపణ
● అడిషనల్ కలెక్టర్ రాధీకా గుప్తాకు ఫిర్యాదు

నిజాంపేట్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని కోమటి కుంట చెరువు ఎఫ్‌టీఎల్‌లో 8,9 బ్లాక్‌లు నిర్మిస్తున్న వాసవి కన్ స్ట్రక్షన్‌కు అనుకూలంగా రిపోర్టు ఇచ్చిన హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌పై విచారణ జరిపి, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలంటూ నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ బృందం విన్నవించింది. సోమవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ రాధీకా గుప్తాకు వినతి పత్రం అందజేశారు. వాసవికి లబ్ధిచేకూరడానికి హెచ్ఎండీ కమిషనర్ ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వడంపై ప్రభుత్వం, హైడ్రా కమిషనర్, కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకోవాలని, హెచ్‌ఎండీఏ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. కోమటి కుంట చెరువులో 8,9 బ్లాక్‌లో ఇక నిర్మాణాలు జరగకుండా, ఇప్పటికే జరిగిన నిర్మాణాలను కూల్చి వేసి చెరువును పరిరక్షించాలని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో సతీష్‌తో పాటు అమరేశ్వరి, శ్రీనివాస్‌గౌడ్,అరుణ్‌రావు, కవితా రెడ్డి, చందూ, పాండు ఉన్నారు.

ఆ రోడ్డు నిర్మాణాన్ని తొలగించాలి

● బాచుపల్లిలోని సర్వేనంబరు 454లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఆకృతి కన్‌స్ట్రక్షన్ వారు నిర్మించిన రోడ్డును తొలగించి, నిర్మాణదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై గతంలో తాము ఫిర్యాదు చేయగా అధికారులు రోడ్డును తొలగించారు. మళ్లీ రోడ్డు వేశారని పేర్కొన్నారు.



ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తాకు వినతి పత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ బృందం

ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీ జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు ప్రజలు చేశారు. ఆదర్శనగర్ వాసులు తాగు నీరులో ప్రెషర్ వస్తోందని, మురుగు నీటి పైప్‌లైన్‌లో మట్టిని తొలగించాలని జీఎం మాధవికి వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లో ఉన్న కొన్ని ప్రాంతాల్లో మంజీరా వృథాగా పోతోందని తెలిపారు.

సమస్యలను సత్వరమే పరిష్కారిస్తాం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామని జడ్సీ అపూర్వ్ చౌహాన్ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఇంజనీరింగ్-9, టౌన్‌ప్లానింగ్-5, ఎలక్ట్రికల్-1 చొప్పున ఫిర్యాదులు స్వీకరించారు. రోడ్లపై గుంతలు, అధ్వానంగా తయారైన రహదారుల గురించి ఫిర్యాదులు రావడంతో జోనల్ ఎస్ఈ చిన్నారెడ్డితో కలిసి జడ్సీ చర్చించారు. తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిళ్ల ఈఈలను ఆదేశించారు.



తొలగించిన తర్వాత

తీరిన 'చెత్త' చింత

● చింతల్‌లో చెత్త కుప్పల తొలగింపు



చెత్త తొలగించక ముందు..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్ శ్మశాన వాటిక, హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో డంప్ చేసిన చెత్తకుప్పలను పారిశుధ్య సిబ్బంది తొలగించారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పలే అనే శీర్షికన ఈనెల 5న 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం ఈ ప్రాంతంలో సిబ్బంది చెత్త కుప్పలను తొలగించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ భూములు కబ్జా

● పట్టించుకోని మున్సిపల్, రెవెన్యూ అధికారులు
● భవనాలు కూల్చకుండానే కలెక్టర్‌కు తప్పుడు నివేదిక
● సీపీఐ బాచుపల్లి మండల నాయకులు

నిజాంపేట్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి మండలంలో వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా కబ్జా చేస్తుంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని సీపీఐ బాచుపల్లి మండల నాయకులు విమర్శించారు. ఈ విషయంలో హైడ్రా అధికారులు సమగ్ర విచారణ జరిపి ఆక్రమదారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. సోమవారం బుద్ధభవన్‌లో జరిగిన ప్రజావాణిలో హైడ్రా అడిషనల్ కమిషనర్‌కు వారు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సీపీఐ కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండలం నిజాంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లో వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సర్వేనంబరు 191లో 59 జీవో కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలానికి పక్కనున్న మరో 200 గజాలు సైతం ఆక్రమించి సంతోష్‌నాయక్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదన్నారు. ఆర్ఐ భాను దానిపై కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో సంతోష్ నాయక్ నిర్మిస్తున్న భవనాన్ని పూర్తిగా తొలగించామని తప్పుడు రిపోర్టు ఇచ్చారని, వాస్తవంగా దాన్ని తొలగించలేదన్నారు.

● అలాగే ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్-3, బ్లాక్ నం. 21,22 వెనుక ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలకు తెర లేపారని తెలిపారు.

● ప్రగతినగర్ జగన్ స్టుడియో ప్రాంతంలోనూ ఇష్టానుసారంగా అక్రమ షెడ్ల నిర్మాణం కొన సాగుతోందన్నారు. ఈ విషయమై టౌన్ ప్లాన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. సీపీఐ నాయకులు దస్తగిరి ఉన్నారు.



ఫిర్యాదుతో సీపీఐ నాయకులు



ప్రమాదకరంగా ప్లాస్టిక్ పోల్స్ మధ్య గుండా వెళ్తున్న వాహనదారులు

ప్రమాదమని తెలిసినా.. ప్రాణాలతో చెలగాటం!

గాజులరామారం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని చిత్తారమ్మ దేవి ఆలయం ఎదుట ప్రధాన రోడ్డుపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ప్రమాదాలు జరగకుండా ప్లాస్టిక్ ఫోల్స్‌ను ఏర్పాటు చేశారు. వాహనదారులు వాటి మధ్య నుంచి వెళ్లకుండా తాడు సైతం కట్టారు. కానీ కొందరు వాహనదారులు ఆతాడును తెంపేసి వాటి మధ్య నుంచి యూటర్న్ చేసుకుంటూ ప్రమాదకర ప్రయాణం చేస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనదారులు వేగంగా వస్తే యూటర్న్ చేసుకుంటున్న వాహనాన్ని ఢీకొట్టే ప్రమాదం ఉంది. ఇలా అడ్డదిడ్డంగా వెళ్లడం వల్ల గతంలో అనేక ప్రమాదాలు జరిగాయని గాజులరామారం గ్రామస్తులు తెలిపారు. పోలీసులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● సమస్యలను పరిష్కరించాలని వినతి



గాజులరామారం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీల వాసులు కోరారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను ఆయన నివాసంలో వారు కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పలు శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పలు సంక్షేమ సంఘ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రారంభం

గాజులరామారం, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి) : గాజులరామారం గ్రామం, మండల ప్రాథమిక పాఠశాలను రూ. 70 లక్షలతో కార్‌నీ వాలీ ఫౌండేషన్ వారు నూతనంగా నిర్మించారు. ఇందులో అన్ని సౌకర్యాలు కల్పించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా టాయిలెట్స్, వంటగది తదితర మౌలిక సదుపాయాలు నిర్మించారు. ఈ పాఠశాలను సోమవారం కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖాధికారి జెమినికుమారితో కలిసి కార్‌నీ వాలీ ఫౌండేషన్ ఇటలీ ఛైర్మన్ జక్కూలైన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సురేష్, స్రవంతి, హైదరాబాద్ ఫౌండేషన్ నిర్వాహకులు చంద్రశేఖర్, శివారెడ్డి, కాంట్రాక్టర్ కె. రత్నేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



నూతన బిల్డింగ్‌లో కార్‌నీ వాలీ ఫౌండేషన్ ఛైర్మన్ జక్కూలైన్ తదితరులు

బాకీ కార్డు ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

దుండిగల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన బాకీ కార్డు ఉద్యమాన్ని మేడ్చల్ జిల్లావ్యాప్తంగా జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా ముఖ్యనాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. ఈ విషయమై ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బాకీకార్డు బ్రోచర్లను ఆవిష్కరించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కృష్ణారావు, కేపీ వివేకానంద్, నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని, నయవంచనను బయట పెట్టడానికే బీఆర్ఎస్ బాకీ కార్డు రూపంలో ప్రజల్లోకి వస్తోందన్నారు.



కాంగ్రెస్ బాకీ కార్డు బ్రోచర్లతో బీఆర్ఎస్ నాయకులు

సర్దార్ కుటుంబానికి బీఆర్ఎస్ అండ

జీడిమెట్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : బోరబండ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు దివంగత నేత సర్దార్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, బీఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిలు అన్నారు. గతంలో బోరబండ డివిజన్‌లో ఇంటి నిర్మాణం చేపడుతుండగా కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా ఆయన ఇంటి నిర్మాణాన్ని కూల్చి వేయించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, ఆయన ఎదుగుదలను ఓర్వలేక ఈ పని చేయడం ఎంత వరకు సమజసం అని మండి పడ్డారు. ఆయన కుటుంబాన్ని సోమవారం పరామర్శించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ మేరకు ఇంటి నిర్మాణం కోసం రూ. 3 లక్షల చెక్కును వారికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సర్దార్ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి



పత్రాలను పరిశీలిస్తున్న డీసీపీ సురేష్ కుమార్

మూసాపేట్‌లో పోలీసుల నాకాబందీ

● 73 వాహనాల స్వాధీనం
● 11 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్ ఏసీపీ సురేష్ కుమార్ పర్యవేక్షణ మూసాపేట్‌లో ఆదివారం రాత్రి 11 గంటల నుంచి సోమవారం తెల్లవారుజాము 2 గంటల వరకు పోలీసులు నాకాబందీ నిర్వహించారు. కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డితో పాటు ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 15 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇతరత్రా సిబ్బంది విధుల్లో పాల్గొని బైక్‌లు, ఆటోలు, కార్లు, ట్రాలీలు తనిఖీ చేశారు. ఎటువంటి పేపర్లు, తప్పుడు నంబర్ ప్లేట్లు, మద్యం తాగి వాహనాలు నడపడం గుర్తించారు. 68 టూ వీలర్స్, నాలుగు ఫోర్ వీలర్స్, ఒక త్రీ వీలర్ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని కూకట్‌పల్లి ట్రాఫిక్ పీఎస్‌కు తరలించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 11 మందిపై కేసులు నమోదు చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాలాజీనగర్ డివిజన్ కనకదుర్గమ్మ టెంపుల్ నుంచి రమ్య గ్రౌండ్‌కు వెళ్లే ప్రధాన రహదారి మొదటి లేయర్‌ను అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి వేశారు. " రోడ్డు తవ్వి.. నిర్మించడం వదిలేసి! " శీర్షికతో ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. నాలుగు వారాలుగా ఇక్కడ ఎటువంటి పనులు జరగడం లేదని, ఆపై తమ వ్యాపారాలు సవ్యంగా సాగడం లేదని వ్యాపారులు దుకాణాలు మూసివేశారని, ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బంది అవుతుందని ఆంధ్రజ్యోతి ప్రశ్నించింది. స్పందించిన అధకారులు.. రోడ్డు మొదటి లేయర్ వేశారు. దీంతో వ్యాపారులు, నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. వారంలో పూర్తిస్థాయిలో రోడ్డు వేసి అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు.



సీసీ రోడ్డు మొదటి లేయర్ వేసిన దృశ్యం



పనులకు శంకుస్థాపన చేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

రహదారి పనులకు శంకుస్థాపన

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఎల్‌జీ విస్టాలో రూ. 40 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం కుత్బుల్లాపూర్‌నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కొంపల్లి పురపాలక సంఘం ఎల్‌జీ విస్టాలో బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయిందని కాలనీ వాసులు గత నెలలో తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. తాను మంత్రి శ్రీధర్‌బాబు వద్ద ఈ విషయమై మాట్లాడానని, రూ. 40 లక్షలను ఆయన మంజూరు చేశారన్నారు. కాగా హన్మంత్‌రెడ్డిని కాలనీ వాసులు శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కొంపల్లి పట్టణ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్, మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ కావలి గోపాల్, నాయకులు శివకుమార్, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజి ముదిరాజ్, సంజీవ రెడ్డి, కాలనీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య



కమలేష్ (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన మూసాపేట్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. పటేల్‌నగర్‌లో నివాసం ఉంటున్న కమలేష్ (28) సెంట్రింగ్ పనిచేస్తాడు. మహారాష్ట్ర గోంగులపూడి గ్రామం నుంచి మూడు నెలల క్రితమే ఇక్కడికి వచ్చాడు. తాను ఉండే గదిలో ఇనుప రాడ్‌కు ఫ్యాంట్‌తో ఉరేసుకున్నాడు. స్థానికుల సమాచారం ద్వారా సెంట్రింగ్ మేస్త్రి అతను ఉండే ప్రాంతానికి చేరుకొని పోలీసులకు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. కుమారుడు విగతజీవిగా కనిపించేసరికి తండ్రి కన్నీరు మున్నీరయ్యారు. ఆ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కమలేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కూకట్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సదరు యువకుడు ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకొని ఉంటాడని వారి ప్రాథమిక నిర్ధారణలో తేలింది.

అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఫిరోజ్‌గూడ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ ఆంజనేయ స్వామి ఆలయ ముఖద్వారాన్ని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల్లో భక్తిభావం పెరగాలన్నారు. ఫిరోజ్‌గూడ వాసుల ఆకాంక్షను నెరవేర్చేందుకు రూ.25లక్షల సొంత నిధులను ఖర్చు చేసి ఆలయ ముఖద్వారాన్ని నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, సతీష్‌గౌడ్, ఖాజా, సుధాకర్‌రెడ్డి, కవిత, ప్రభాకర్, శ్రీనివాస్, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.